
www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 11 జులై 2024



భూ సేకరణ పూర్తి చేయండి: కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఏపీఐఐసి, రైల్వే లైన్ తదితర భూ సంబంధిత పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత ఆర్డీఓలను, అధికారులను కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. బుధవారం జెసి ధ్యానచంద్రతో కలిసి కలెక్టరేట్‌లో రెవెన్యూ, పరిశ్రమల శాఖ తదితర అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ సేకరణ పెండింగ్‌లో ఉన్న ఏపీఐఐసీ అంశాలు, రైల్వే లైన్ భూ సేకరణ పెండింగ్ అంశాలు త్వరితగతిన పూర్తి చెయ్యాలని సూచించారు. రేణిగుంట బైపాస్ వద్ద పెండింగ్‌లో ఉన్న రైల్వే లైన్ (తూకివాకం జంక్షన్ వద్ద), గూడూరు డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న నడికుడి నుంచి శ్రీకాళహస్తి రైల్వే లైన్, ఏపీఐఐసీలో పెండింగ్‌లో ఉన్న సీబీఐసి, వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, ఇనగలూరు అపాచీ అంతర్గత పనులను తదితర భూ సంబంధిత అంశాలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో పెంచల కిషోర్, ఆర్డీఓలు నిషాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, రవి శంకర్ రెడ్డి, ఏపీఐఐసి ఎస్డిసి నరసింహులు, జడ్ఎం చంద్రశేఖర్, స్పెషల్ జోన్ విజయరత్నం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

- స్కీం వర్కర్లను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలి
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వంద వాసి నాగరాజు



గూడూరులో


కెవిబి పురంలో


పాకాలలో


నాగలాపురంలో



నారాయణవనంలో


వెంకటగిరిలో

ప్రజాశక్తి-గూడూరు టౌన్: స్కీం వర్కర్లను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటి కరణ పేరుతో కార్పొరేట్లకు దారా దత్తం చేస్తుందన్నారు. కేంద్రం వెంటనే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలన్నారు. ప్రైవేటీకరణను, జాతీయ నగదు బదిలీ పథకాన్ని ఆపాలన్నారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర వెలుగు, మెప్మా, ఉపాధి హామీ, ఆయుష్, సేంద్రియ, వ్యవసాయం, 108, 104 అన్నీ రంగాల్లో పనిచేసే కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమాన పనికి-సమాన వేతనం చెల్లించాలన్నారు. అనంతరం సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలన్నారు. నూతన పెన్షన్ స్కీం రద్దు చేయాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలని, స్టీల్ ప్లాంట్ రక్షణకు కేంద్ర ప్రభుత్వం చర్చలు చేపట్టాలన్నారు. అనంతరం ఆశా, అంగన్వాడీలో పనిచేసే కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారి న్యాయమైన డిమాండ్లను తీర్చాలన్నారు. అనంతరం బిల్డింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. సంక్షేమ బోర్డులోని నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని, ఆ నిధులను సంక్షేమ బోర్డులో జమ చేయాలన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి సురేష్, డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు, మణి, అడపాల ప్రసాద్, వెంకట రామిరెడ్డి, చంద్రయ్య, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు పుట్టా శంకరయ్య, గుర్రం రమణయ్య, వెంకటేశ్వర్లు, అర్.శ్రీనివాసులు, వెంకటప్పయ్య, కొల్లపూడి వెంకట సుబ్బయ్య, అంగన్వాడీ అధ్యక్షులు ఇంద్రావతి, కార్యదర్శి ప్రభావతి, ట్రెజరర్ మంగమ్మ, సెక్టార్ లీడర్ లక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జానకి, జిల్లా సహాయ కార్యదర్శి ఉషా తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: కోర్కెల దినోత్సవం సందర్భంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో కెవిబి పురం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేట్టారు. అంగన్వాడి జిల్లా కోశాధికారి ఎం.రాజేశ్వరి, సిఐటియు మండల కార్యదర్శి ఎన్.నాగరాజు మాట్లాడుతూ గతంలో బిజెపి ప్రభుత్వం అంగన్వాడీలకి వేతనాలు పెంచుతామని, ఐసిడిఎస్‌ను బలోపేతం చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏ.పూర్ణ, శ్రీదేవి, భారతి, వసంతకుమారి, మాధవి, మునేశ్వరి, కవిత పాల్గొన్నారు. అదేవిధంగా పాకాల తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన వర్కర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, కేశవరెడ్డి, మహిళా నాయకులు సుగుణమ్మ, షకీలా, షఫియా భాను, మమత, మరియాంబి తదితరులు పాల్గొన్నారు. నాగలాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అంగన్వాడీలు బుధవారం ధర్నా చేపట్టారు. తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సావిత్రి, విజయలక్ష్మి, విజయ, గీత, లావణ్య, లోకేశ్వరి, దీప పాల్గొన్నారు. నారాయణవనం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు, సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు మండల అధ్యక్షులు మునిశంకర్, నాగభూషణం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జయసుధ, గౌరీ, వరలక్ష్మి, రాణి, జీవ పాల్గొన్నారు.

వెంకటగిరి: సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడీలు, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు కోర్కెల దినోత్సవం సందర్భంగా వెంకటగిరి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మునిరాజా మాట్లాడుతూ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనువెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు లీడర్స్ ఏ.మంజుల, సుభాషిని, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట: కోర్కెల దినోత్సవ సందర్భంగా రేణిగుంట ఐసిడీఎస్ ప్రాజెక్టు అఫీస్ వద్దకు అంగన్వాడి వర్కర్స్, మినివర్కర్స్, హెల్పేర్స్, ర్యాలీ చేపట్టారు. సిడీపీఓకి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ధనమ్మ, భాగ్య, పాండురంగమ్మ, విజయ, అంబిక, రేవతి, శారద, లీల పలువురు పాల్గొన్నారు.

సత్యవేడు: సత్యవేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం కోర్కెల దినోత్సవం సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.


రేణిగుంటలో



సత్యవేడులో

కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త చట్టాలను రద్దు చేసి, కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ రామాంజనేయులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మురళి, నిర్మల, ఝాన్సీ, భారతి, సురేఖ, నాగరాజ, మంజుల, కాంతమ్మ, విజయ, తిరుమల, రమేష్ పాల్గొన్నారు.

అవి చట్టాలా.. ఉరి తాడులా..

- ప్రమాదకర కొత్త క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి: సిఐటియు డిమాండ్
- తిరుపతి కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చినవి చట్టాలా.. అవి డ్రైవర్‌ల పాలిట ఉరితాడులా అని సిఐటియు నాయకులు ధ్వజమెత్తారు. ప్రమాదకర కొత్త క్రిమినల్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న కోర్కెల దినం సందర్భంగా తిరుపతి కలెక్టరేట్ ఎదుట ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. కలెక్టర్ ఏవో జయరాములుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు డ్రైవర్లను ఇబ్బందులకు గురిచేసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం చట్టం తీసుకొచ్చే ముందు లా కమిషన్ ఆఫ్ ఇండియా, సంస్థల ప్రముఖులతో సంప్రదించాల్సి ఉందన్నారు. కనీసం పార్లమెంటులోనైనా సవివరమైన చర్చ జరగకుండా ప్రతిపక్షాలను గెంటేసి చట్టాల్ని ఆమోదింపజేరని, నాలుగు రోజుల్లో రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారన్నారు. ఆ విధంగా చట్టాలు అమలు చేసింది డ్రైవర్ల గొంతు కోయడానికా అని దుయ్యబట్టారు. ప్రమాదకరమైన చట్టాలతో డ్రైవర్లు పదేళ్ల పాటు జైలుపాలైతే వారి కుటుంబాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. దుర్మార్గమైన చట్టాలను తక్షణం రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు యన్.మాధవ్, కె.వేణుగోపాల్ మాట్లాడుతూ కఠినమైన చట్టాలతో భారీగా జరిమానాలు, శిక్షలు పెంచితే ప్రమాదాలు తగ్గుతాయనడం శుద్ధ తప్పు అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.రమణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తంజావూరు మురళి, సిఐటియు నగర నాయకురాలు పి.బుజ్జి, ఆటో యూనియన్ తిరుపతి నగర కార్యదర్శి జి.వాసు, బాదుల్లా, సత్తివేడు మృగ, వై.కుమార్, వెంకటేష్, శ్రీనివాసులు, కేశవులు, కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

డయేరియా నివారణపై తక్షణ చర్యలు చేపట్టాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

ప్రజాశక్తి- గూడూరు టౌన్: జిల్లాలో డయేరియా చాప కింద నీరులా విస్తరించి ప్రజల ప్రాణాలను బలిగొంటోందని, తక్షణమే అధికారులు స్పందించి డయేరియా నివారణపై చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం గూడూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని పేర్కొన్నారు. పట్టణంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ప్రాంతంలో డయేరియాతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతో బాధాకరం అన్నారు. చెన్నూరులో పదుల సంఖ్యలో డయేరియాతో ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చేరి చికిత్స పొందుతున్నారని అన్నారు. అధికారులు



స్పందించిన పాపాన పోలేదన్నారు. చెన్నూరుని గతంలో ప్రస్తుత సీఎం చంద్రబాబు దత్తత తీసుకున్నారని గుర్తు చేశారు. కానీ చెన్నూరు అభివృద్ధి చెందిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. చెన్నూరు ప్రాంతంలో మౌలిక వసతులు అధ్వానంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డయేరియా నివారణకి చర్యలు చేపట్టి, ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో గూడూరు సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటియు పట్టణ కార్యదర్శి సురేష్, డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు, చెన్నూరు సీపీఎం నాయకులు గుర్రం రమణయ్య, వెంకటప్ప, అర్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గంటల తరబడి ఔటర్‌లోనే సెవెన్ హిల్స్ ఎక్స్ప్రెస్ రైలు


- ప్రయాణికులు ఇబ్బందులు పట్టించుకోని రైల్వే శాఖ



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్ళు సెవెన్ హిల్స్ ఎక్స్ప్రెస్ రైలులో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. గంటల తరబడి ఔటర్‌లో నిలిపివేయడం వల్ల దాని వెనక్కి వచ్చే రైళ్లకు మాత్రం పంపి వేయడంతో ప్రయాణికులు రైల్వే శాఖపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం సికింద్రాబాద్ నుంచి అనంతపురం మీదుగా తిరుపతికి వస్తున్న సెవెన్ హిల్స్ ఎక్స్ప్రెస్ ఉదయం 6 గంటలకు తిరుపతి రైల్వే స్టేషన్ చేరుకోవాల్సి ఉంది. అయితే చంద్రగిరి వద్ద ఉదయం ఐదున్నర గంటలకే అవుటర్‌లో నిలిపివేసి సెవెన్ హిల్స్ ఎక్స్ప్రెస్ దాని వెనుక వచ్చే రైళ్లకు తిరుపతి పంపడం పట్ల ప్రయాణికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సుమారు రెండున్నర గంటలసేపు చంద్రగిరి ఔటర్‌లోనే రైలు ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. ఉదయం 8, 10 గంటలకు ఎక్స్ప్రెస్ తిరుపతి చేరుకోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు ప్రయాణికుల అవస్థలు వర్ణాతీతంగా మారింది. తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సకాలంలోనే గమ్యాన్ని చేర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

'నగరంలో దేవాదాయ భూములను కాపాడండి'

- సిపిఎం నేత కందారపు మురళి డిమాండ్



ప్రజాశక్తి-తిరుపతి బ్యూరో: తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల పరిధిలో ఉన్న హథీరాంజీ మఠం భూములను, పరకాల మఠం భూములను, దేవాదాయ భూములను సంరక్షించాలని సిపిఎం నేత కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ దౌర్జన్యాలను, ఆక్రమణలను సహించలేక ప్రజలు నూతన ప్రభుత్వానికి పగ్గాలు అప్పజెబితే.. ప్రస్తుత అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష వైసిపి నేతలతో కలిసి హథీరాంజీ మఠానికి సంబంధించిన పది ఎకరాల భూమిని కాజేయాలని కుట్రపూరితంగా ప్రయత్నం చేస్తున్నారని, దీన్ని తక్షణం ఆపాలని సీఎం చంద్రబాబుకి కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగర నడిబొడ్డున ఉన్న ఎంఆర్ పల్లి పోలీస్‌స్టేషన్‌కు అభిముఖంగా ఉన్న ప్రాంతంలో 10ఎకరాల భూమిని 145, 147/1 సర్వే నంబర్లలో గత నెల నుంచి అధికార పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధి స్థానికంగా ఉన్న వైసిపి చోటా నేతలు కలిసి ఈ భూములను కొట్టేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం తెలిసి అడ్డుకున్న మఠం అధికారులను అక్కడే ఉన్న రూంలో కూర్చోబెట్టి బట్టలూడదీయించి నాన బూతులు తిడుతూ భయకంపితులను చేశారని, బ్రతుకు జీవుడా అంటూ బయటపడిన అధికారులు మఠం ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారని తెలిపారు. మఠం ఉన్నతాధికారి రమేష్ ఆర్‌డిఓకు గత నెలలోనే లేఖ రాశారని, ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ సమక్షంలో పంచాయతీ నిర్వహించారన్నారు. పోలీసుల సమక్షంలోనే ఆక్రమణదారులు అధికారులపై దౌర్జన్యానికి వెళ్ళడం దారుణమని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు తాము దౌర్జన్యాలను సహించమని, ఆక్రమణలను అడ్డుకుంటామని చెబుతున్న మాటలకు ఆచరణలో వేరుగా ఉన్నాయని ఆయన అన్నారు. మఠం భూములను ఓ పథకం ప్రకారం కొట్టేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని, 145 సెక్షన్ విధించినా, కోర్టులో వ్యాజ్యాలు ఉన్నా ఏమాత్రం లెక్కచేయకుండా అధికార పార్టీ నాయకుల అండతో పది ఎకరాల భూమికి కాంపౌండ్ వాల్ కట్టి, ప్లాట్లు వేసి అంకణం ఒకటిన్నర లక్షల రూపాయల చొప్పున బరితెగించి అమ్ముతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని వివరించారు. తక్షణం ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని హథీరాంజీ మఠం భూములను కాపాడాలని తిరుపతి నగరంలో జరుగుతున్న దౌర్జన్యాలను, అన్యాయాలను అరికట్టాలని సీఎం చంద్రబాబుకి విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛతే లక్ష్యం.. బాధ్యత మరువం

- మంగళంలో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్
- స్వయంగా చెత్తను తొలగించిన కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని


చెత్తను తొలగిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే


ప్రజాశక్తి-తిరుపతి మంగళం: స్వచ్ఛతే లక్ష్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులను ఆదేశించారు. విధుల్లో బాధ్యతాయుతంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బుధవారం మంగళంలో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా చెత్తకుండీలో చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ పారిశుద్ధ్యంపై ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ ప్రజలకు గతంలో తెలుగుగంగ నీరు అందించేందుకు నిధులు మంజూరు చేశామని, ప్రభుత్వం మారడంతో ఆ విషయం మరుగున పడిందన్నారు. కాగా మంగళం ప్రాంత ప్రజలకు తెలుగుగంగ నీరు సరఫరా చేయడానికి అమసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని ఎమ్మెల్యే కోరారు. ఆ ప్రాంతంలో నివాసముంటున్న పేదలకు చిందేపల్లి వద్ద పట్టాలిచ్చారని, అయితే వారికి టిడ్కో ఇండ్లు కట్టించేందుకు సర్వే ట్రైనింగ్ అకాడమికి కేటాయించిన స్థలాన్ని ఇవ్వాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మంగళం ప్రాంతంలో జనాభాకు తగ్గట్టుగా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేస్తామని, పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసే విధంగా ఆలోచన చేస్తామన్నారు. అనంతరం కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఫ్రైడే డ్రైడేను పాటించి దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. తెలుగుగంగ నీటి సరఫరా, టిడ్కో ఇండ్ల నిర్మాణానికి అవసమైన మేరకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి, జిల్లా పంచాయతీ అధికారి సుశీలదేవి, విద్యుత్‌శాఖ ఏఈ హరికృష్ణ, మంగళం పీహెచ్‌సీ వైద్యాధికారులు జయంతి, స్రవంతి పాల్గొన్నారు.

పరామర్శ..

పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మంగళంలో పలువురిని పరామర్శించారు. జయశంకర్ కాలనీలో జనసేన కార్యకర్త సాయి తల్లి అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. అదే కాలనీలో ఉంటున్న ప్రత్యేక ప్రతిభావంతురాలు అర్చన విన్నపం మేరకు పింఛన్ వచ్చేలా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. తుడా అధికారులు అడ్డుకున్న స్థలంలో తిరిగి ఆలయ నిర్మాణం చేపట్టేలా చేస్తానని అక్కడి స్థానికులకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నాయకులు ఈశ్వర్ రెడ్డి, గోపీనాథ్, మహేశ్వరి, మధు, ఈశ్వరయ్య, భాస్కర్ రెడ్డి, సురేష్, సుబ్బు యాదవ్, భాస్కర్ రెడ్డి, బాషా, రమణ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్ధికి కలిసి పనిచేద్దాం..

- కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ
- అభివృద్ధి అంశాలకు కౌన్సిల్ ఆమోదం



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుపతి అభివృద్ధికి కలసి పనిచేద్దామని తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. బుధవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన జరిగింది. సమావేశానికి తిరుపతి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ హాజరైయ్యారు. సమావేశంలో అజెండాలోని 45 అంశాలను ఆమోదించారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ కలసి తిరుపతిని అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. కార్పొరేటర్ల సహకారం అవసరమన్నారు. కమిషనర్ అదితిసింగ్ మాట్లాడుతూ అభివృద్ధి అంశాలపై కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదించడం జరిగిందన్నారు. కార్పొరేటర్లు తెలియజేసే సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి అందరి సహకారం తీసుకుంటామని తెలిపారు. నగరంలో అండర్ డ్రైనేజీ పాతది అయిపోవడం, కొత్తగా యుడిఎస్ ఏర్పాటు చేసుకోవాల్సి అవసరం ఉందన్నారు. తాగునీటి సరఫరా మెరుగుపరచాలన్నారు. టిడిఆర్ బాండ్లపై వస్తున్న ఆరోపణలపై నిజనిర్ధారణ కమిటి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ యుడిసి ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. ఆర్టీసీ, రైల్వే స్టేషన్‌ల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ సమన్వయంతో అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ మాట్లాడుతూ కార్పొరేషన్‌లో జరిగే ఏ పని తన దృష్టికి తెలియజెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేటర్ దొడ్డరెడ్డి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ టీడీఆర్ బాండ్లు అవినీతిపై ఎమ్మెల్యే విచారణ జరిపించి అర్హులకు బాండ్లు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఆమోదించినవివే..

- లక్ష్మీపురం సర్కిల్, రామానుజుచార్య సర్కిల్, ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు కొరకు రూ.55.89లక్షల కేటాయింపు.
- ఏడాధికి 23 అద్దె వాహనాల ఏర్పాటుకు రూ.1.03కోట్లు
- తూకివాకం డ్రైవేస్ట్ షెడ్‌కు మిషనరి, ఫౌండేషన్, లైటింగ్ కోసం రూ.39.85లక్షలు
- 11వ వార్డులో పెద్దకాపు లేఔట్ ప్రదేశంలో సిసి రోడ్డు, కాలువల నిర్మాణానికి రూ.37.80లక్షలు
- హెల్త్, ఇంజనీరింగ్, యుడిఎస్ కార్మికులకు, సిబ్బందికి యూనిఫారం, చెప్పులు, సోపులు, కొబ్బరి నూనెకు రూ.87.10లక్షలు
- 35వ వార్డులో పాత యుడిఎస్ పైప్ లైన్లు మార్చుటకు, రోడ్లు డ్యామేజ్ అయిన చోట్ల కొత్త సిసి రోడ్లు వేయుటకు రూ.40.70లక్షలు
- 1 నుండి 50 వార్డుల్లో యుడిఎస్ లైన్లు నందు బ్లాక్ తీయుటకు కావల్సిన వస్తువులు, మిషనరి కోసం రూ.41.55లక్షలు
- జోన్ 1,3,4 వార్డుల్లో రూ.49.35లక్షలు
- అదేవిధంగా 5,6,7 వార్డుల్లో పెద్ద కాలువల్లో పూడికలు తీయించుటకు రూ.49.80లక్షలు
- వీధి కుక్కలకు శస్త్ర చికిత్సలు చేసి, యాంటీ రాబీస్ వ్యాక్సిన్లు వేయుటకు ఒకొక్క కుక్కకు రూ.1200 చొప్పున అనిమల్ కేర్ ల్యాండ్ వారికి సంవత్సరానికి అయ్యే ఖర్చు రూ.48.6లక్షలు చెల్లించేందుకు..
- నగరంలోని 4 అన్నా క్యాంటీన్లను ప్రైవేటు వారికి కేటాయించిన లీజులను రద్దు పరుస్తూ, త్వరలోనే అన్నా క్యాంటీన్లు ఏర్పాటుకు ఆమోదం.

– నగరంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

జగన్‌ను కలిసిన నేదురుమల్లి


జగన్‌ను కలిసిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి- వెంకటగిరి: వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని తాడేపల్లిలో తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నేదురుమల్లి తిరుపతి జిల్లాకు సంబంధిం చిన తాజా రాజకీయ పరిస్థితులు, వైసిపి కార్యకర్తలు, నాయకులపై చోటు చేసుకుంటున్న దాడుల సంఘటనలను జగన్ మోహన్ రెడ్డికి వివరించారు.

నగదు జమకాక పోతే తెలపండి..

- మండల వ్యవసాయ అధికారి రమేష్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండలంలోని రైతులు పీఎం కిసాన్ ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం పొందుతూ ఏ కారణం వల్ల అయినా బ్యాంకు ఖాతాలో నగదు జమకాక పోతే తమ దృష్టికి తీసుకొస్తే శుక్రవారం పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు తమ వెంట పొలం పట్టాదారు పాస్ బుక్ నకలు, ఆధార్ కార్డు నకలు, బ్యాంక్ అకౌంట్ నకలు తీసుకొని తమ కార్యాలయానికి రావాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

శ్రీనివాస ఐఏఎస్ స్టడీ సర్కిల్ ప్రారంభం

డీఎస్సీ, టెట్ మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ


ఐఏఎస్ స్టడీ సర్కిల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస స్టడీ సర్కిల్ ను తిరుపతి ఎంఎల్ఏ అరణి శ్రీనివాసులు బుధవారం ప్రారంభించారు. స్థానిక బాలాజీ కాలనీలోని ఎస్ వి మ్యూజి అరణక్ కళాశాల సమీపంలోని ఆదిత్య టవర్స్‌కి ఎదురుగా ఏర్పా టు చేసిన స్టడీ సెంటర్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్ని రకాల పోటీ పరీక్షలకు అనుభవజ్ఞులు, నిపుణుల ఆధ్వర్యంలో శ్రీనివాస స్టడీ సెంటర్ నాణ్యమైన శిక్షణను అంది స్తుందన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా డీఎస్సీ, టెట్ శిక్షణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. హాజరైన విద్యార్థులు అందరికీ డీఎస్సీ మెటీరియల్స్‌ను ఉచితంగా అందించారు. స్టడీ సెంటర్ నిర్వాహకులు పి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ స్టడీ సెంటర్‌లో ఐఏఎస్‌తో పాటు, గ్రూప్ –1, 2, 3, 4, బ్యాంకు, టీటీడీ జాబ్స్, ఆర్ఆర్బీ రైల్వే జాబ్స్, ఆర్పిఎఫ్, ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ వంటి పోటీ పరీక్ష లకు లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుల్లెట్ రమణ, సైకాలజీ ఫ్యాకల్టీ కె. హరిబాబు, శివనాథ్, విష్ణువర్దన్, గాయత్రి, మహమ్మద్ రఫీ, పెంచలయ్య, నవీన్, అమర్నాథ్ రెడ్డి, అశ్విని పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కురుగొండ్ల చొరవ

మూడేళ్ల సమస్యకు గంటలో పరిష్కారం

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్: గత ప్రభుత్వం చేసిన తప్పిదం కారణంగా మూడేళ్లుగా పరిష్కారం కాని సమస్యను వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ బుధవారం సర్వసభ్య సమావేశంలో పరిష్కరించారు. ఇందిరమ్మ గృహాలు ఫేజ్ టులో ఇంటి స్థలం వచ్చి ఇల్లు నిర్మించుకున్న మూలం మంజులకు రావాల్సిన పట్టాను ఇవ్వకుండా సచివాలయం చుట్టూ, మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ సమస్యను పరిష్కరించకుండా అధికారులు వున్నారని బుధవారం మండల సర్వసభ్య సమావేశంలో బాధితురాలు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకి ఇవ్వడంతో స్పందించిన ఆయన సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ డి ఇ వెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకుని ఎక్కడ తప్పిదం జరిగిందో వారిని పిలిపించి ఓటీఎస్ లో రిజిస్ట్రేషన్ అయిన ఇంటి డాక్యుమెంటును, ఇందిరమ్మ పక్క గృహ పట్టాను లబ్ధిదారులకు అందించారు. ఈ పట్టా అందుకున్న మూలం మంజుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. మూడు సంవత్సరాలుగా పడుతున్న ఇబ్బందులను తమ ఎమ్మెల్యే గంటలో పరిష్కరించాలని మీడియాకు వివరించారు.

పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మిట్టపాలెం పాఠశాలను బడి బయట పిల్లలను (ఒఎస్సి)రాష్ట్ర సలహాదారులు గీత బుధవారం తనిఖీ చేశారు. ఈ సమయంలో విద్యార్థులకు అందించిన స్టూడెంట్ కిట్స్ నాణ్యత, వాటి ఉపయోగాన్ని విద్యార్థులకు స్వయంగా తెలిపారు. మిట్టపాలెం ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు స్వయంగా తమ సొంత ఖర్చులతో ఆటో ఛార్జీలు వెచ్చించి ఐదుగురు బడి బయటి విద్యార్థులను పాఠశాలలో నమోదు చేయించారు. ఆ పిల్లలకు ఒ ఎస్ సి రాష్ట్ర సలహాదారులు గీత చేతుల మీదుగా స్టూడెంట్స్ కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, సిఎంఒ సురేష్, ఎఎల్ఎస్సిఒ శ్రీధర్ , మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని సన్మానించిన వినుత కోటా


ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న జనసేన ఇన్‌ఛార్జి వినుత కోటా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మె ల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని జనసేన నియోజక వర్గ ఇన్ ఛార్జి వినుత కోటా బుధవారం సన్మానిం చారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి మొదటగా శ్రీకాళహస్తికి విచ్చేసిన సందర్భంగా ఎన్టీఆర్ భవన్ లో వినుత కోటా మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన్ను ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుత భర్త చంద్రబాబు, జనసేన నేతలు పాల్గొన్నారు.

పిల్లల చదువు కుటుంబానికి ఆసరా: ఎంఈవో

ప్రజాశక్తి -బాలాయపల్లి: పిల్లలు చదువుకోవడం వల్ల కుటుంబానికి ఆసరాగా ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం 'నేను బడికి పోతా' కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడికి పంపించకుండా పనిలో పెట్టి కుటుంబ అభివృద్ధిని కోల్పోవద్దని పేర్కొన్నారు. బడి ఈడు పిల్లలను బడికి పంపిస్తే చదువు చెప్పి వాళ్లక్కయ్యే ఖర్చు కూడా తల్లిదండ్రులకు అందిస్తామన్నారు. చదువు లేకపోతే అభివృద్ధి లేదని గుర్తు చేశారు. బడికి పంపించకుండా తల్లిదండ్రులు పనులకు పంపితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మం లో ఉపాధ్యాయులు, స్థానిక ఎస్ఐ మహబూబ్ సుభాన్, స్థానిక ప్రాథమి క, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గిరిజన కాలనీలో గర్భిణులకు పౌష్టిక ఆహారంపై పంచాయతీ కార్యదర్శి ఇందిర బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణులకు ఇచ్చే పాలు, గుడ్లు పౌష్టిక ఆహారాన్ని అంగన్‌వాడీ టీచర్లు క్రమం తప్పకుండా వారికి అందించాలని, అంగన్‌వాడీలను స్కూలుకు వచ్చే పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించి పిల్లలకు కథల రూపంలో వారికి మంచి మంచి బొమ్మలు చూపించి చదువుపై అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఇచ్చే పౌష్టికాహారం కిటున్న సర్పంచ్ బూదురు వెంకటమ్మ చేతుల మీదుగా గర్భిణులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ కాంచన, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా శైలజ, ప్రసాద్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఏ శైలజ, సిద్దులు ప్రసాద్ నియమితులయ్యారు. స్థానిక రోటరీ క్లబ్ ఆవరణలో బుధవారం సంస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, రోటరీ క్లబ్ జిల్లా ఎలెక్ట్ గవర్నర్ బి ఆర్ శ్రీధర్, జోనల్ గవర్నర్ హేమచంద్ర, అసిస్టెంట్ గవర్నర్ కరుణానిధి చిలిపిరెడ్డి పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సామాజిక సేవ చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. కొత్త అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో కూడా సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా సాగాలని ఆకాంక్షించారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్, మాజీ కార్యదర్శి డాక్టర్ వెంకటరామన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ఆలత్తూరు గ్రామానికి చెందిన ప్రాథకోన్నత పాఠశా లలో పేద విద్యార్థులు చుట్టుపక్కల గ్రామాల నుండి పాఠశాలకు వచ్చేందుకు ఆటో సౌకర్యం కల్పించారు. ఇందుకు సంవత్సరానికి ప్రభుత్వం 80 వేల రూపాయలు అందిస్తోంది. ఈ మేరకు జూన్ నెలకు సంబంధించి ఎనిమిది వేల రూపా యల చెక్కును ఎంఈవో రవీంద్రనాథ్ ఆటో డ్రైవర్‌కు అందించారు. ఇటీవల రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పార్టీల నాయకులు గ్రామాభివృద్ధికి చొరవ చూపి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలను బలోపేతం చేస్తున్నారు.

కుదుట పడుతున్న డయేరియా బాధితుల ఆరోగ్యం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: డయేరియా బారిన పడిన మానసిక వికలాంగుల ఆరోగ్యం కుదుటపడుతు న్నట్లు వైద్యులు తెలిపారు. పాస్ మానసిక వికలా ంగుల ఆశ్రమంలో మంగళవారం సుమారు 17 మందికి డయేరియా సోకింది. అందులో ఇద్దరు మరణించగా మరో 5మంది పరిస్థితి విషమంగా మారిన విషయం విధితమే. రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్యం కుదుటపడి నట్లు వైద్యులు వెల్లడించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని బుధవారం పాస్ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ పరిస్థితి ఆరా తీశారు. బాధితులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు కేంద్రాన్ని సందర్శించి, అక్కడ ఆహారాన్ని పరీక్షలు నిమిత్తం హైదరాబాద్‌కు పంపించారు.

ఎసిబి వలలో సచివాలయ ఉద్యోగి


సచివాలయ ఉద్యోగి గణేష్ భాస్కర్

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు మండలం కన్నావరం పంచాయతీ కన్నావరం సచివాల యంలో జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం దాడిచేసి రైతు నుండి రూ.4 వేలు లంచం తీసుకుంటున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణేష్ భాస్కర్ ను పట్టుకున్నారు. కన్నవరం గ్రామానికి ఒక చిన్న రైతు ఏడాది క్రితం నుండి తనకు తల్లిదండ్రుల నుండి సంక్రమించిన కొద్దిపాటి పంట భూమిని సర్వే చేయించు కోవాలని గత ఏడాది కాలంగా సచివాలయం చుట్టూ తిరుగుతుండగా స్థానిక సచివాల యంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణేష్ బృందం 6వేల రూపాయలు లంచంగా ఇస్తే తప్ప సర్వే నిర్వహించలేమని చెప్పడంతో భాస్కర్ 6 వేల రూపాయలు లంచంగా సమర్పించుకోలేనని తాను ఒక పేద రైతునని తన ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెప్పి 2 వేల రూపాయలు మాత్రమే తన వద్ద వుందని చెప్పడంతో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణేష్ ఆ నగదును తన తన బంధువు ఫోన్ పే ఖాతాలోకి జమ చేయాలని సూచించగా భాస్కర్ వెంటనే చెల్లించుకున్నారు. అయినా సరే మరో నాలుగు వేలు సమర్పిస్తే తప్ప సర్వే చేయలేనని ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణేష్ బృందం తెలిపింది. దీంతో భాస్కర్ జిల్లా అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించాడు. ఎసిబి విసిరిన వలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ బృందం తప్పించుకోగా గణేష్ మాత్రం పట్టుబడ్డాడు. ఈ దాడిలో డిఎస్‌పి జెస్సీ ప్రశాంతి, అధికారులు ఈశ్వర్, సునీల్ కుమార్, సూర్య నారాయణ పాల్గొన్నారు.

ఎస్‌వియూ అభివృద్ధికి సహకరించండి : టీఎన్‌ఎస్‌ఎఫ్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సెనేట్ హాలులో తిరుపతి కార్పొరేషన్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా ఎమ్మెల్యేగా ఎన్నికై మొదట యూనివర్సిటీకి వచ్చిన సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగత ఏర్పాట్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుని, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణని భారీ గజమాలతో సన్మానించారు. తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సన్మానించి యూనివర్సిటీ అభివృద్ధికి కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థి నాయకులు డాక్టర్ పాకనాటి హరికృష్ణ యాదవ్, పత్తిపాటి వివేక్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ కార్యదర్శి అశోక్, నాయకులు భీష్మ పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

పాస్ మనో వికాస్ పాఠశాల సందర్శనలో ఎమ్మెల్యే


పాస్ మనో వికాస్ పాఠశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాని

ప్రజాశక్తి -రామచంద్రాపురం(తిరుపతి రూరల్): మానసిక ప్రత్యేక ప్రతిభావంతుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధచూపాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. మానసిక ప్రత్యేక ప్రతిభావంతుల ఆశ్రమం (పాస్ మనో వికాస్) పాఠశాలను ఎమ్మెల్యే పులివర్తి నాని బుధవారం సందర్శించారు. మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం వుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. డయేరియాతో రుయాస్పత్రిలో చికిత్స పొందుతున్న 16 మందిలో ఇద్దరు మృతి చెందారు. మానసిక ప్రత్యేక ప్రతిభా వంతులు చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాస్ మనో వికాస్ పాఠశాలను తనిఖీ చేశారు. క్షుణ్ణంగా పరిశీలించిన ఎంఎల్ఏ దివ్యాంగులకు సేవ చేయటం ఎంతో గొప్ప విషయమని అయితే డయేరియాతో ఇద్దరు మృతి చెందడం తీవ్రంగా వేదనకు గురి చేస్తోందన్నారు. ఈ పరిస్థితికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. డయేరియా లక్షణాలు బయటపడిన వెంటనే ఆస్పత్రికి తరలించామని ఇద్దరు పరిస్థితి విష మించి మృతి చెందగా, మిగిలిన వారి ఆరోగ్యం నిలకడగా వుందని, వారికి స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా ప్రత్యేక చికిత్స అందిస్తున్నామని అధికారులు తెలిపారు. పాస్ మనో వికాస్ పాఠశాల కేంద్రంలో 6 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు వయసు వున్న 72 మంది ఆశ్రయం పొందు తున్నారని వివరించారు. అనారోగ్యానికి గురైన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఆశ్రమంలో తాగు నీరు, వంట గదిని, పరిసరాలను పరిశీలించారు. ఆశ్రమంలో ఎప్పటికప్పుడు బ్లీచింగ్‌తో శుభ్రపరిచి స్వచ్ఛమైన నీరు, పరిశుభ్ర ఆహారం వారికి అందించాలని ఆశ్రమ సిబ్బందికి తెలిపారు. ఆశ్రమంలోని ఇతర పిల్లలూ డయేరియా బారిన పడకుండా వైద్య సిబ్బంది ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. చిన్న రోగ లక్షణాలు కనబడినా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడి సుధా యాదవ్, ఏ ఈశ్వర్ రెడ్డి, దొడ్ల కరుణాకర్ రెడ్డి, అల్మినేని మధు నాయుడు, ఎంపీడీవో రమేష్ బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాయితీ పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ


పచ్చిరొట్ట విత్తనాలు అందిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి శ్రీకాళహస్తి రూరల్ : మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయ ఆవరణలో బుధవారం నియోజకవర్గ రైతులకు 50 శాతం రాయితీతో కూడిన పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరలకు అమ్ముకోలేక తీవ్ర నష్టాలు చవి చూశా మన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులను రైతులు కొనుగోలు చేశామని ఈ విత్తనాల వల్ల పంటలు దిగుబడి రాక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతుల సంక్షేమం కోసం అను నిత్యం శ్రమిస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో పంట నష్టం వాటిల్లిన రైతులు తనకు తెలిపితే ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. నియోజక వర్గంలో ఎవరైనా రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే క్షమించేది లేదని హెచ్చరించారు. ప్రతి రైతుకు ప్రభుత్వం వ్యవసాయానికి ఉపయోగపడే యంత్రాల ను రాయితీ కింద అందించేందు కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ ప్రసాద్ రావు, శ్రీకాళహస్తి మండల ఏడిఏ రమేష్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట, మండల వ్యవసాయ అధికారులు, శ్రీకాళహస్తి మండల ఎంపీడీవో పటాన్ రఫీ ఖాన్, శ్రీకాళహస్తి మండల టిడిపి అధ్యక్షుడు కామేష్ యాదవ్, నాలుగు మండలాల నుంచి రైతులు పాల్గొన్నారు.

'శెట్టిపల్లి భూ బాధితులకు న్యాయం చేయండి'

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: శెట్టిపల్లి భూముల్లో తమ కష్టార్జితంతో ప్లాట్లను కొనుగోలు చేసి పిల్లల భవితపై ఆశలు పెట్టుకున్న వేలాదిమంది ప్లాట్ల దారులకు భూ సమస్యను పరిష్కారం చేసి న్యాయం చేయాలని ఎస్వీ యూనివర్సిటీ శానేట్ హాల్ వద్ద నిరసన తెలిపారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంను బుధవారం యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో నిర్వహించారు. సమావేశం వద్ద శెట్టిపల్లి ప్లాట్ల కొనుగోలుదారులు తమకు న్యాయం చేయాలని నిరసన తెలిపారు. సమావేశంకు వచ్చిన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, కమిషనర్ అదితిసింగ్‌లకు వినతిపత్రం అందజేశారు. శెట్టిపల్లి ప్లాట్ల కొనుగోలుదారులకు న్యాయం జరిగేలా కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టాలని కోరారు. అనంతరం సిపిఎం నగర కార్యదర్శి సుబ్రహ్మణ్యం, శెట్టిపల్లి ప్లాట్ల బాధితుల కమిటీ కన్వీనర్ రాధాకృష్ణలు మీడియాతో మాట్లాడారు.

కోర్టు తీర్పును గౌరవించాలి

మఠం భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవు: రమేష్ నాయుడు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి గ్రామీణ మండలం అవిలాల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 145లో 1.58 1/4, 147/1లోని 25.20 1/2 సెంట్లు స్థలం హథిరాంజీ మఠం స్వాధీన అనుభవంలో వుందని, ఈ స్థలంలో దౌర్జన్యంగా మఠం సిబ్బందిని బంధించి, వేధించిన ఎం.నరసింహారెడ్డి, పి. లింగమూర్తి, సేతు మాధవ్ లపై ఇప్పటికే పోలీసులకు కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశామని హథిరాంజీ మఠం పరిపాలన అధికారి రమేష్ నాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాస్తవాలను పక్కనపెట్టి ప్రజాప్రతి నిధులను టార్గెట్ చేస్తూ మఠం భూముల విషయాలలో వారి పేర్లను ప్రస్తావించడం సరికాదన్నారు. గత నెల 10వ తేదీన మఠంకు సంబంధించిన స్థలంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారని అడ్డుకోవడానికి వెళ్లిన మఠం సిబ్బంది గంగాధర్, రవిచంద్ర రెడ్డి, విజయ్ కుమార్, మునిరాజాలను గదిలో నిర్బంధించి అసభ్యకరమైన మాటలను అని మానసికంగా హింసించారన్నారు. దీనిపై ఆ రోజే దేవాదాయ శాఖ కమిషనర్, తిరుపతి అర్బన్ ఎస్‌పికి, తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. పరకాల స్వామి మఠం, హథిరాంజీ మఠం మఠాలకు సంబంధించి బాగా పంపిణీ డాక్యుమెంట్ నెంబర్: 2656/1999 ద్వారా మార్చి నెల 24వ తేదీ 1999 నుండి హథిరాంజీ మఠం ఆధీనంలో ఉందన్నారు. ఈ మఠంకు చెందిన భూమిపై తిరుపతి రూరల్ మండల మేజిస్ట్రేట్ 145 సిఆర్పిసి నోటీసులను జారీ చేశారన్నారు.

మహిళా వర్సిటీలో ముగిసిన శిక్షణా సదస్సు


శిక్షణా సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రీమియర్ షిప్ శిక్షణ సదస్సు బుధవారం సావేరి అతిథి గృహంలో బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ టీబీఐ సీఈవో డాక్టర్ సూర్య కుమార్ మాట్లాడుతూ విద్యార్థినులు ఇలాంటి ఎంటర్‌ప్రీన్యూర్ స్కిల్స్ హిల్స్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. వ్యాపార రంగంలో ఉత్పత్తిదారుడు ఎలా నూతన సరికొత్త వినియోగదారులకు అనుగు ణంగా వస్తువులను ఉత్పత్తి చేసే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి నిధులందరూ వివిధ ఇన్నోవేషన్ సెంట ర్స్ ని చూసి అందులో నిర్వ హించిన వివిధ రకాల కార్యక్రమాలను, కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సి వాణి, డాక్టర్ పి మల్లికార్జున, ప్రొఫెసర్ ఆర్ నాగరాజు, ప్రొఫెసర్ జి రజిత, డాక్టర్ లత, డాక్టర్ వైశాలి డాక్టర్ రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అధికారులను ఆదేశించారు. ఎంపిపి తంబి రెడ్డి తనుజా రెడ్డి అధ్యక్షతన వెంకటగిరి మండలంలోని మండల సర్వసర సమావేశం బుధవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా చూడాలన్నారు. గతంలో ఇసుక అధిక ధరల కారణంగా పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నా రన్నారు. గత ప్రభుత్వం ఇంటి స్థలాలను గ్రామాల జనావాసాల్లో కాకుండా శ్మశానాల వద్ద చెరువులో లేఅవుట్లు వేస్తున్నారని వాటిపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి గ్రామీణ ప్రాంతంలోనే వారికి అనుకూలమైన చోట ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి, మురికి కాలువల సమస్యలు లేకుండా చూడాలన్నారు. వెంకటగిరి గూడూరు రోడ్డు సమస్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానన్నారు. మండలంలోని అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పప్పు చంద్రమోహన్ రెడ్డి, శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య, సర్పంచులు ఎంపీటీసీలు, అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

పిల్లల తొలి అడుగు అంగన్‌వాడీ కేంద్రం: ఎమ్మెల్యే


పిల్లల వద్ద అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చిన్నపిల్లలు తొలి అడుగు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రవేశం అని నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తెలిపారు. పుత్తూరు పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిబ్బంది నగిరి నియోజకవర్గ ఎంఎల్ఎల్ గాలి భాను ప్రకాష్‌తో పరిచయ వేదిక పుత్తూరు ఏఎంసీ కళ్యాణమండపంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారని, అంగన్ వాడీ కేంద్రం అభివృద్ధికి సహాయ సహకారాలు ఉంటుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ వాటికలు నిర్వహించ డానికి అవసరమైన, కూరగాయలు విత్తనాలను సెక్టార్ లీడర్ల ద్వారా అంగన్వాడి 129 అంగన్వాడీ కేంద్రాలకు అందించారు. సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో కసిరెడ్డి పద్మజ మాట్లాడుతూ భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు వడమాలపేట మండల స్థాయి అధికారులు ఎమ్మార్వోలు, శ్రీనివాస్ గౌడ్ రాజసింహ నరేంద్ర ఎంపీడీవోలు– ఇందిరమ్మ సుజాతమ్మ ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు రెండు మండలాలకి సంబంధించిన నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి కసిరెడ్డి పద్మజ, ఐసిడిఎస్ , సూసప గీతాంజలి సంధ్య మనీలా అనిత పాల్గొన్నారు, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు: తహశీల్దారు

సిపిఎం నాయకుల చొరవతో సూచిక బోర్డు ఏర్పాటు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలో ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఏర్పేడు మండల తహశీల్దారు ఉదయ భాస్కర్ రాజు హెచ్చరించారు. మర్రిమందలో ఇందిరమ్మ పట్టాలు ఇచ్చి భవిష్యత్తు అవసరాల కోసం ఉంచిన డంపింగ్ యార్డ్ స్థలంలో మండలంలోని వికృతమాల రెవెన్యూలో 132/133 సర్వే నెంబర్లలో ఎకరా భూమిని పలువురు ఆక్రమించేందుకు యత్నించారు. దీన్ని అడ్డుకోవాలని సిపిఎం నాయకులు కోరడంతో రెవెన్యూ అధికారులు స్పందించి రెవెన్యూ అధికారులు సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజశేఖర్ , ఆర్ఐ నల్లయ్య, సిపిఎం మండల కార్యదర్శి కరిముల్లా, సంఘం నాయకులు రంగయ్య, డివైఎఫ్ఐ నాయకులు రాంబాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దాతల సాయంతో ఆలయ అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సామాన్య భక్తుల సేవకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో రాహు–కేతు పూజా సామగ్రి గది, మండపాలు, లగేజీ కౌంటరు, బిక్షాల గాలిగోపురం వద్ద దుకాణా లతో పాటు వివిధ విభాగాలను బుధవారం ఆయన పరిశీలించారు. బిక్షాల గాలిగోపురం సమీపంలో ఉన్న దుకాణాలు మాస్టర్ ప్లాన్ లో భాగంగా తొలగిస్తామని, అంతవరకు దుకాణాలు నిర్వహించుకోవచ్చన్నారు. మాస్టర్ ప్లాన్ పనులు ప్రారంభమైతే ఈ దుకాణాలు తొలగించవలసి ఉంటుందన్నారు. బిక్షాల గాలిగోపురం మార్గంలో ఉన్న గోపూజ ప్రాంతంలో సరైన సౌకర్యాలు కల్పించకపోవడంపై ఏఈవో ధనపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై నిర్వహణ సక్రమంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇక లగేజీ కౌంటర్లలో నిర్ణీత ధరకు మించి డబ్బు వసూలు చేస్తే టెండరు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆలయ అధికారులు తరచూ పర్యవేక్షిస్తూ భక్తులను మోసం చేయకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్ వీఎస్ఎన్ మూర్తి, టీడీపీ నేతలు రంగినేని చెంచయ్యనాయుడు, రావిళ్ల మునిరాజా నాయుడు పాల్గొన్నారు.

అధికార పార్టీ నాయకులు బెదిరిస్తున్నారు..!

తహశీల్దారుకు అంగన్‌వాడీల ఫిర్యాదు


డిటికి వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - బాలాయపల్లి : అంగన్‌వాడీ వర్కర్లు , హెల్పర్లను అధికార పార్టీ నాయకులు బెదిరిస్తున్నారని బుధవారం డిప్యూటీ తహశీల్దారుకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ మండల కార్యదర్శి సరూప రాణి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులకు తమ వర్కర్లు అంటే చిన్న చూపు చూస్తూ స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని బెదిరింపులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలన్నారు. కొత్త ప్రభుత్వం 42 రోజులు సమ్మెలో ఇచ్చిన మినిట్స్ కాపీలోనే అంశాలను వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టండి

- ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలో ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజుల వసూళ్లలో నయా దందాను మొదలుపెట్టారని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి, నయ దందాకు చెక్ పెట్టాలని గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు పాలిత్యా శివశంకర్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ఆర్ఐఒ కు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా శివ శంకర్ నాయక్ మాట్లాడుతూ పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు ఎంత డబ్బైనా ఖర్చు పెడతారనే ఒక బలహీనతను పరిగణలోకి తీసుకొని కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులే కాకుండా మెయింటెనెన్స్ ఛార్జీలు, పుస్తకాలు యూనిఫామ్ ఇలా వివిధ రకాల పేర్లతో వసూళ్ల దందాకు తెరతీశారన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం

- డేగా రవి రాఘవేంద్ర

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : మన రాష్ట్రంలోని కారంచేడులో దళితులపై చోటు చేసుకున్న దురాగతాలు నేటికీ మరువలేకున్నామని ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగా రవి రాఘవేంద్ర పేర్కొన్నారు. కారంచేడు ఘటన జరిగి 39 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆ ఘటన పై ఆవేదన వ్యక్తం చేస్తూ బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన కోట పట్టణంలో షాదీ మందిర్‌లో సంఘీభావంగా చేపట్టనున్న కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను వారు బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీలు వారి హక్కుల పరిరక్షణకు పోరాటాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, సభ్యులు సుందరం, మాధవ్, వెంకటేశ్వర్లు , పెంచలయ్య, సాంబమ్మ పాల్గొన్నారు.

ఘనంగా 'రిపీట్ కేఫ్' ప్రారంభం


రిబ్బన్ కట్‌చేసి రిపీట్ కేఫ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాశక్తి -తిరుపతి సిటీ, రామచంద్రాపురం: తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన రిపీట్ కేఫ్‌ను తిరుపతి, చంద్రగిరి ఎమ్మెల్యే లు అరణి శ్రీనివాసులు, పులివర్తి నానిలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఫ్ యజమా నులు పసుపులేటి కృష్ణ ప్రసాద్, లక్ష్మణ్ కుమార్‌లు ఎమ్మెల్యేలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యేలు రిబ్బన్లు కట్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో కేఫ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యతతో కూడిన ఆరోగ్యకంమైన ఆహారాన్ని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, అమరరాజా సంస్థల పిఆర్ఓ బాబ్జి చౌదరి, కేఫ్ యాజమా న్యం పసుపులేటి కుసుమకుమారి పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

ప్రజాశక్తి - ఓజిలి : 'హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడు కోండి' అంటూ ద్విచక్ర వాహన దారులకు ఓజిలి ఎస్ఐ రవిబాబు బుధవారం అవగా హన కల్పించారు. మండల పరిధిలోని రాజు పాలెం జాతీ య రహదారి వద్ద వాహ న దారులకు హెల్మెట్ వాడకంపై పలు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడు తూ తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వ కుండా జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. హెల్మెట్ ధరించ కుండా ద్విచక్ర వాహన దారులు ప్రయాణం చేస్తేజరిమానాలు విధిస్తామని సూచిం చారు.